క్లుప్తంగా

ఆక్రమిత స్థలం పరిశీలన



మునగపాక మండలంలో పర్యటిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి

మునగపాక: అసిస్టెంట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. మునగపాక బైపాస్ రోడ్డులో స్థలం ఆక్రమణకు గురైందని అందిన ఫిర్యాదుమేరకు ఆమె సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. సర్వేయర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్కడ నుంచి నారాయుడుపాలెం వెళ్లి రేషన్ డీలర్‌పై విచారణ చేపట్టారు. ఆమె వెంట ఇన్‌చార్జి తహసీల్దార్ వినయ్,సర్వేయర్ శ్రీనివాసరావు,ఆర్ఐ రమేష్ ఉన్నారు.

ఉపాధిహామీ పథకం కూలీ మృతి



చెల్లయ్యమ్మ మృతదేహం

యలమంచిలి: ఉపాధి హామీ పథకం పనులు చేస్తుండగా ఓ కూలీ మృతి చెందింది. మండలంలో పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఇత్తంశెట్టి చెల్లయ్యమ్మ(63) ఉపాధి హామీ పథకం పనులకు శుక్రవారం ఉదయం తోటి కూలీలతో వెళ్లింది. పనులు చేస్తూ ఘటనా స్థలంలో కుప్పకూలిపోయి మృతిచెందినట్టు తోటి కూలీలు,కుమారుడు ఇత్తంశెట్టి అప్పలనాయుడు తెలిపారు.

మసీదులో ప్రత్యేక ప్రార్థనలు



యలమంచిలి జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

యలమంచిలి: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక జామియా మసీదులో శుక్రవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సీఐ షేక్ గఫూర్, పట్టణంలోని ముస్లింలు ఈప్రార్థనల్లో పాల్గొన్నారు.

చురుగ్గా సీసీ రోడ్డు, కాలువ నిర్మాణం



కశింకోట పూసర్ల వీధిలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు, కాలువ నిర్మాణ పనులు

కశింకోట : స్థానిక పూసర్ల వీధి ప్రాంతంలో రూ.30 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు, మురికి కాలువ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మంజూరు చేసిన నిధులతో పూసర్లవీధి రామాలయం నుంచి సంతబయల వరకు దీన్ని నిర్మిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు పనులను శుక్రవారం పర్యవేక్షించారు.

నిత్యం నడకతో ఆరోగ్యం

అనకాపల్లిటౌన్ : నిత్యం నడవడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ పెరిగి, నాడీ వ్యవస్థ మెరుగుపడి ఆరోగ్యంగా జీవించవచ్చని వైద్యుడు డి.డి. నాయుడు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ బెల్లం మార్కెట్‌యార్డ్ వాకర్స్, అనకాపల్లి వాకర్స్ క్లబ్, ఎన్టీఆర్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం బెల్లంమార్కెట్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నడకతో గుండె సమస్యలు, పక్షవాతం, సుగర్, కీళ్ల నొప్పులు, అధిక బరువు సమస్య నుంచి విముక్తి పొందవచ్చన్నారు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ పెరగడానికి నడక ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ యల్లపు శివ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతో అన్ని వర్గాలకూ భరోసా

- ఎమ్మెల్యే రమణమూర్తిరాజు
- వేల్పూరులో 'జగనన్నే మా భవిష్యత్తు'

రాంబిల్లి: జగనన్నతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. వెల్పూరులో శుక్రవారం ఆయన 'జగనన్నే మా భవిషత్తు, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ సందర్శించి, మాట్లాడారు. పథకాలు సక్రమంగా అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. ఇంటికి, ఫోన్‌కు అంటించే స్టిక్కర్లు అందజేశారు. అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, ఆసరాతో పాటు పలు సంక్షేమ పథకాలను సమర్థంగా అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ (తేజ),జి.శిరీష శ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు డి.ఎస్.ఎన్. రాజు (బుజ్జి), సిరిదళ్ల దేముళ్లు, కిల్లాడ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

అచ్యుతాపురం(అనకాపల్లి): యలమంచిలి నియోజక వర్గ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపైనా, సీఎం జగన్‌మోహన్ రెడ్డిపైన సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని ఎమ్మెల్యే కన్నబాబు రాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రారంభించామని తెలిపారు. జగనన్న పరిపాలనలో అందిస్తున్న సంక్షేమంపై వివరించి ప్రజల మద్దతుతో వారికి ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తున్నామని చెప్పారు. సెల్ ఫోన్‌లకు కూడా స్టిక్కర్లు అందిస్తున్నామని, మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.

నేవల్‌బేస్ నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది

నేవల్ బేస్ నిర్వాసిత గ్రామ ప్రజల్లో ముందుగా మత్స్యకారులకు ప్యాకేజీ అందిస్తామని తెలిపారు. దీనిపై డిఫెన్స్ అధికారులతో సంప్రదింపులు జరిపామని చెప్పారు.నేవల్ బేస్ వచ్చిన తర్వాత సుమారు 200 పడవలు వేటకు వెళ్లకుండా ఆగిపోయాయని, అందువల్ల మత్స్యకారులకు నష్టం జరిగిందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు రూ. లక్షా ముప్పై వేల పరిహారంతో పాటు, బోటుకు రెండు లక్షల యాభై వేల రూపాయల పరిహారం అందిస్తామని, దీనికి తోడు ఇంటిలో పెద్ద కుమారుడికి ప్యాకేజీ వంటి ప్రతిపాదనలకు అమలు జరిగే అవకాశం ఉందన్నారు. రెండవ విడతలో మిగిలిన వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి చెక్కుల పంపిణీ ఉంటుందని వివరించారు. విలేకరుల సమావేశంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద, వైఎస్సార్‌సీపీ అచ్యుతాపురం మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు, నాయకులు కోన లచ్చన్నాయుడు, ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వెల్పూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు

సంపూర్ణ సంక్షేమం ఘనత జగన్‌దే



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం: పేదలకు సంపూర్ణ సంక్షేమం అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం గోకులపాడు శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పరిపాలన తీరు, ప్రభుత్వం నుంచి అందుకున్న పథకాలతో సంతృప్తి చెందారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. నేరుగా లబ్ధిదారులను గుర్తించి పథకాలు అందించిన ఒక్క సీఎం జగన్ మోహన్‌రెడ్డేనని పలువురు మహిళలు సంతోషంగా బదులిచ్చారు. వలంటీర్‌తో మాకు కావాల్సి సదుపాయాలు అందేలా చేస్తున్నారని చెప్పారు. జగనన్నే మళ్లీ సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయమండలి అధ్యక్షుడు చిక్కాల రామారావు, పాయకరావుపేట పట్టణశాఖ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,సర్పంచ్‌లు మల్లే లోవరాజు, దారబోయిన గణేశ్వరరావు,కోశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు,పేరిచర్ల శ్రీపతిరాజు, అద్దేపల్లి నూకునాయుడు,చింతలపాటి మణిరాజు, మైలారు శ్రీనివాసరావు,చీకట్ల భాస్కరరావు, గంజి వెంకటరమణ,మామిడి చంటి,చల్లపల్లి సత్తిబాబు, ఎస్.రాయవరం, పెనుగొల్లు పీఏసీఎస్‌ల పర్సన్‌ఇన్‌చార్జులు అల్లాడ నాగరాజు, దోసపాత్రుని హనుమంతరావు, సోషల్‌మీడియా నియోజకవర్గ కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు
- పెదకలవలాపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

రాంబిల్లి: ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. పెదకలవలాపల్లిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఏయే కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారో వివరించి, జగనన్నకు అండగా నిలవాలన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), ఎంపీపీ జి.శిరీష శ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు డీఎస్ఎన్ రాజు(బుజ్జి), సర్పంచ్ యలమంచిలి కనకారావు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పాల్గొన్నారు.



పెదకలవలాపల్లి గ్రామంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

సోదరభావంతో మెలగాలి



మాట్లాడుతున్న ఎస్ఐ ఆలీ

మునగపాక: కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఎస్ఐ మహమ్మద్ ఆలీ అన్నారు. స్థానిక ఆల్‌నూర్ మజీద్‌లో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసంలో ఎంతో భక్తి భావాలతో ఈద్ నిర్వహిస్తారన్నారు. మజీద్ అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముస్లింపెద్దలు మహబూల్,ఆడమ్,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ,సర్పంచ్ దిమ్మల అప్పారావు,ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మ్యోహనరావు,పెద్దలు బొడ్డేడ అప్పలనాయుడు,దాడి సాంబశివ, సలీం,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి 'ఆసరా'

మునగపాక: మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్ ఆసరా ఎంతో దోహదపడుతోందని తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి అన్నారు.మండలంలోని తోటాడలో శుక్రవారం వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. మహిళా పక్షపాతిగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సేవలందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేతలు షేక్ ఇస్మాయిల్, నాగేంద్ర,పరమేష్, శ్రీనివాసరావు,రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోటాడ సర్పంచ్ మంగవేణి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మునగపాక: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, వలంటీర్లు,పార్టీ నేతలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడా గమనించాలని, అలాగే రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలు మరిన్ని అందాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.



వాడ్రాపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సర్పంచ్ నూకరాజు

కూలీలందరికీ జాబ్‌కార్డులు

మునగపాక: ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు కోరారు. మూలపేటలో శుక్రవారం ఆయన ఉపాధిహామీ పథకం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన కూలీలందరికీ జాబ్‌కార్డులు అందజేస్తామన్నారు. ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్యనాయుడు, సచివాలయ కన్వీనర్ బొడ్డేడ జ్యోత్స్నఆదికుమార్,వార్డు సభ్యులు మొల్లేటి గోవిందరావు,కాండ్రేగుల వరలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పల్లపు ఆనందపురంలో వైఎస్సార్‌సీపీ నేత అల్లవరపు రమణబాబు ఉపాధిహామీ పథకం పనులను ప్రారంభించారు.సర్పంచ్ పెదబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



మూలపేటలో ఉపాధిహామీ పథకం పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు

ఆకట్టుకున్న సంకీర్తనలు



అన్నమయ్య సంకీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు

మునగపాక: స్థానిక పంచాయతీ వీధిలో సీతారాముల ఆలయం వద్ద శుక్రవారం రాత్రి పలువురు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో మునగపాకకు చెందిన అన్నమయ్య స్వర తరంగిణి ఆధ్వర్యంలో సంకీర్తనలు ఆలపించారు.

భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



యలమంచిలి ఆర్‌సీఎం చర్చిలో ఏసుక్రీస్తును శిలువ వేసే ఘట్టం ప్రదర్శన



పాయకరావుపేటలో శిలువతో ర్యాలీగా బయలుదేరిన ఏస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అమ్మాజీ

యలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాల్లో గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ఏసుక్రీస్తు శిలువ మోసే ఘట్టాలను ప్రదర్శించారు.

యలమంచిలి: స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ఏసుక్రీస్తును శిలువ వేసే ఘట్టాలను ప్రదర్శించారు. ఉదయం 7గంటలకు తులసీనగర్ నుంచి ప్రారంభమైన ఈ శిలువ మార్గం పట్టణంలో ప్రధాన రహదారి గుండా సెయింట్ మేరీ పాఠశాల గ్రౌండ్ వరకు సాగింది. సెయింట్ మేరీ పాఠశాల గ్రౌండ్‌లో ఏసు ప్రభువును శిలువ వేసే ఘట్టాలు ప్రదర్శించారు. క్రైస్తవులు శుక్రవారం ఉదయం ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి కేథలిక్ చర్చి సంఘం సభ్యులు ఫాదర్ కె.లూకాస్,వై.ప్రేమ్‌కుమార్,మేరీ, కె.నానాజీ, జి.జీవన్, మేరీ తదితరులు

పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

పాల్గొన్నారు. యలమంచిలి పట్టణంలో పురాతన ఆంధ్రా బాప్టిస్టు సెంటీనరీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, ఏసుక్రీస్తు శిలువ మార్గం పై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం. కిరణ్ చంద్ర ప్రసాద్,టి.కృపావరం, జి.మురళీరాజు,పి.చిన్నికుమార్, ఎం.హైరామ్, ఇ.ఎ.వి.ప్రసాద్,జి. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: పట్టణంలో గుడ్ ఫ్రై డేను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజీవ్ నగర్ కాలనీ వద్ద కొండ పై నున్న కల్వరి కొండ టెంపుల్ వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఏస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ పాల్గొన్నారు. కొండపై ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల కల్వరి బాపిస్టు చర్చి నుంచి నాగరాజుపేట, లింగాలకాలనీ, దుర్గాకాలనీ మీదుగా రాజీవ్ నగర్ కాలనీ వద్దనున్న కల్వరి కొండ వరకు శిలువ ప్రదర్శన నిర్వహించి, ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పెదపాటి మేఘరంజన్, రాష్ట్ర లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి కల్యాణి లక్ష్మణరావు, నాయకులు పల్లా ప్రసాద్, తాటిపాక లోవరాజు, కంచర్ల రాజుబాబు, పెదపాటి ప్రవీణ్ కుమార్, ఇంజరపు సూరిబాబు, కవ్వల కుమార్, ఫాస్టర్ ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నక్కపల్లి, ఉద్దండపురం, చినతీనార్ల, పెద తీనార్ల, దేవవరం, నామవరం, గొడిచర్ల, చినదొడ్డిగల్లు, వేంపాడు, నెల్లిపూడి తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే నిర్వహించారు.

కోటవురట్ల: మండలంలో గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక క్రీస్తు కృపాలయ బాప్టిస్టు చర్చి, బెతస్థా ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఎస్.రాయవరం: మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.



కొరుప్రోలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



చినతీనార్ల చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కోటవురట్ల కేకేబీ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

ఆరోగ్యంపై జాగ్రత్త అవసరం



మునగపాకలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పాయకరావుపేట పీహెచ్‌సీ సిబ్బంది

మునగపాక: ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మునగపాకలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ సీజన్‌లో జ్వరాలు,విరేచనాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాజా ఆహారం తీసుకోవాలని తెలిపారు. జంక్ ఫుడ్ జోలికి పోరాదన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఉమామహేష్, సీతా మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఆరోగ్య సూత్రాలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ ఉద్యోగి రమణ మూర్తి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాల పై అవగాహన పెంచుకోవాలని సర్వసిద్ధి ఎంపీహెచ్‌వోలు నాగేశ్వరరావు, సత్యనారాయణలు అన్నారు.వరల్డ్ హెల్త్ డేను పురస్కరించుకుని సర్వసిద్ధిలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

తిమ్మాపురంలో డ్రై డే ఫ్రైడే

గ్రామాల్లో దోమలు బెడద పెరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పెనుగొల్లు పీహెచ్‌సీ వైద్య విస్తరణాధికారి శ్రీనివాస్ అన్నారు. తిమ్మాపురం గ్రామంలో డ్రై డే ఫ్రై డే నిర్వహించారు.



సర్వసిద్ధిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హనుమాన్ శోభా యాత్ర రేపు

అనకాపల్లిటౌన్ : ఈ నెల 9న జరప తలపెట్టిన హనుమాన్ శోభాయాత్రలో ప్రతి రామభక్తుడు పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా శోభాయాత్ర ప్రచారకుడు ఎం.జె.పి.కొండలరావు తెలిపారు. పట్టణంలోని గవరపాలెంలో శోభాయాత్రను పురస్కరించుకుని శుక్రవారం బైక్‌ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ శోభాయాత్ర పట్టణంలోని సుంకరమెట్ట జంక్షన్ నుంచి ప్రారంభమై కొత్తూరు పంచాయతీ పరిధి హనుమాన్ విగ్రహం వరకూ కొనసాగుతుందన్నారు.

10న ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ

మునగపాక: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 10న ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండేళ్లలో గ్రామాల్లో జరిగిన పనులకు సంబంధించి ఇటీవల తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు.

కళాసీలకు పని కల్పించాలి



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

రాంబిల్లి: రసూల్ డెకర్ పరిశ్రమ యాజమాన్యం కళాసీలకు యథావిధిగా పని కల్పించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కంపెనీ వద్ద కలాసీలు నిర్వహిస్తున్న ధర్నా శుక్రవారం మూడో రోజు కొనసాగింది. ఈ ధర్నా శిబిరాన్ని కోటేశ్వరరావు సందర్శించి, మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము, కలాసీల నాయకులు జి. నాగేశ్వరరావు, జి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.